సాక్షి అనకాపల్లి

శనివారం। 19। ఆగస్టు। 2023



'హాకి'న్ ఇండియా శైలజ

ఓ రైతు బిడ్డ హాకీ గోల్ కీపర్‌గా రాణిస్తోంది. జాతీయ స్థాయిలో సత్తా చాటడానికి సన్నద్ధమవుతోంది. IIలో



అప్పన్న సన్నిధిలో..

సింహాచలం: వరాహ లక్ష్మీనృసింహస్వామిని శుక్రవారం రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి దర్శించుకున్నారు.

మోస్తరు వర్ష సూచన

అనకాపల్లి టౌన్: రాగల అయిదు రోజులు ఓ మోస్తరు వర్షసూచన ఉందని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం వాతావరణ విభాగం శాస్త్రవేత్త ఎంబీజీఎస్ కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19న 23 మి.మీ., 20న 12, 22న 6, 23న 4 మిల్లీమీటర్ల వర్షపాతం కురుస్తుందన్నారు.

న్యూస్‌రీల్

విద్యాభివృద్ధికి సీఎస్సార్ నిధులు

- కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



పరవాడ బాలికల వసతి గృహంలో పనులను ప్రారంభించిన కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి

పరవాడ: ప్రభుత్వ విద్యాలయాలు.. వసతి గృహాల ఆధునికీకరణకు సీఎస్సార్ నిధులు వెచ్చించాలని పరిశ్రమల యాజమాన్యాలను కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి కోరారు. జేఎన్ ఫార్మా సిటీలో యుజియా ఫార్మా స్పెషాలిటీస్ (అరబిందో అనుబంధ సంస్థ) పరిశ్రమ రూ.50 లక్షల సీఎస్సార్ నిధులతో చేపట్టనున్న పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ నిధులతో పరవాడ బీసీ బాలికల వసతి గృహం, తానాం బాలుర బీసీ వసతి గృహాల్లో ఆధునికీకరణ పనులు చేపడతారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీఎస్సార్ నిధులు విరివిగా వెచ్చించి విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడానికి ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అరబిందో పరిశ్రమ ఎండీ నిత్యానందరెడ్డి మాట్లాడుతూ సీఎస్సార్ నిధులతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. ఎంపీడీవో వి.హేమసుందర్రావు, ఈవోఆర్డీ పద్మజ, సోషల్ వెల్ఫేర్ అధికారులు, వార్డెన్లు, పరిశ్రమ యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

20న గ్రూప్-1, 2 కోచింగ్ ఎంపికకు ప్రవేశపరీక్ష

తుమ్మపాల: గ్రూప్-1, 2 కోచింగ్ ఎంపికకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 20న ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్టు జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి టి.అజయ్‌బాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ స్టడీ సర్కిల్, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులకు ఎస్ఎంఎస్‌ల ద్వారా సమాచారం పంపామని పేర్కొన్నారు. అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను apstdc.apcfss.in పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. రెండు గంటల పాటు 100 మార్కులకు నిర్వహించే పరీక్షలో ప్రశ్నపత్రం బహుళ ఎంపిక విధానంలో ఉంటుందని పేర్కొన్నారు.

కీచక తండ్రి అరెస్ట్

అనకాపల్లి టౌన్: కుమార్తెపై లైంగిక దాడి చేయడమే కాక నిలదీసినందుకు భార్య, బిడ్డలపై హత్యాయత్నానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ అందించిన వివరాలు.. నేరేడుపండ్లు ఇస్తానంటూ శంకరం గ్రామానికి చెందిన వ్యక్తి గత నెల 30న కోడూరు గ్రామం వద్దకు కుమార్తెను తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. అప్పటి నుంచి ఆమె మౌనంగా ఉండడంతో తల్లి ఆరా తీసింది. ఈ విషయమై మరుసటిరోజు భర్తను నిలదీయగా ఆ రోజు రాత్రి తల్లీబిడ్డలపై హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ విషయంపై ఈనెల 15న గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేయగా హత్యాయత్నంతోపాటు పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దిశ డీఎస్పీ మహేష్ నిందితుడ్ని వెంకుపాలెం గ్రామం వద్ద శుక్రవారం అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో హాజరుపర్చగా న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.

సెప్టెంబర్ 3 నుంచి కార్పొరేటర్ల స్టడీ టూర్

డాబాగార్డెన్స్: జీవీఎంసీ కార్పొరేటర్లు స్టడీ టూర్‌కి వెళ్లనున్నారు. అమృత్‌సర్, శ్రీనగర్ మున్సిపల్ కార్పొరేషన్లలో వచ్చే నెల 3 నుంచి 10వ తేదీ వరకు పర్యటిస్తారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, తాగునీరు, మురుగునీటి వ్యవస్థల నిర్వహణపై అధ్యయనం చేస్తారు. కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు, అధికారులతో పలు అంశాలు చర్చిస్తారు.

స్వయంభూ విఘ్నేశ్వరస్వామి ఆలయంలో హుండీల లెక్కింపు




హుండీ లెక్కిస్తున్న అధికారులు, శ్రీవారి సేవకులు

చోడవరం: చోడవరం శ్రీ స్వయంభూ విఘ్నేశ్వరస్వామివారి దేవాలయంలో శుక్రవారం హుండీ లెక్కింపు జరిగింది. దేవదాయశాఖ అధికారులు, ఆలయ ట్రస్టుబోర్డు సభ్యుల పర్యవేక్షణలో శ్రీవారి సేవకులు ఆలయంలో హుండీలను లెక్కించారు. రెండు హుండీలను లెక్కించగా రూ.లక్షా 32 వేల 875 ఆదాయం వచ్చిందని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎస్.వి.వి.సత్యనారాయణమూర్తి తెలిపారు.

ఆపదలో అండగా..



ఈ ఫొటోలో ఉన్న వ్యక్తి పేరు ముచ్చకర్ల రమేష్. మాడుగుల మండలం పోతనపాడు అగ్రహారం అతని స్వగ్రామం. మూడు వారాల క్రితం రమేష్ తండ్రి రామునాయుడు విద్యుత్ షాక్‌తో మరణించారు. దాంతో తల్లి, సోదరుడు సహా అతని కుటుంబం రోడ్డున పడింది. వారిది వ్యవసాయ ఆధారిత కుటుంబం. ఎలా బతకాలిరా భగవంతుడా.. అని దీనంగా ఉన్న ఆ కుటుంబాన్ని వైఎస్సార్ బీమా పథకం ఆదుకుంది. జూలై 30న రామునాయుడు మరణించగా సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్‌ను సంప్రదించి దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వం తక్షణమే రూ.10 వేలు అందించింది. దరఖాస్తు చేసుకున్న వారం రోజుల్లోనే నామినీగా ఉన్న రమేష్ బ్యాంక్ ఖాతాలో రూ.4 లక్షల 90 వేలు జమ అయ్యాయి. దిగులుగా ఉన్న ఆ కుటుంబానికి ధీమా కల్పించింది ఈ పథకం.



- పేద ప్రజలకు వైఎస్సార్ బీమా ధీమా
- దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలకు ఆసరా
- కష్టం ఎదురైన వారంలోనే బీమా సొమ్ము చెల్లింపు
- గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా పథకం అమలు

సాక్షి, అనకాపల్లి: బీమా పథకం నుంచి కేంద్ర ప్రభుత్వం తప్పుకుంది. కంపెనీలు ప్రీమియమూ పెంచేశాయి. అయితే, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బీమా అమలు విషయంలో వెనక్కి తగ్గలేదు. సొంతంగా వైఎస్సార్ బీమా పథకాన్ని తీసుకొచ్చి బాధిత కుటుంబాలకు అండగా నిలిచింది. పెద్ద దిక్కు కోల్పోయి శోకసంద్రంలో మునిగిన కుటుంబ సభ్యులకు నేనున్నా అంటూ భరోసా కల్పిస్తోంది. పేదలకు సంక్షేమాన్ని అందించే క్రమంలో ఎన్ని ఇబ్బందులు ఎదురవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. వైఎస్సార్ బీమా అమలులో ఈ విషయం స్పష్టంగా కనిపిస్తోంది. గతంలో బీమా పథకంలో కేంద్ర ప్రభుత్వం తన వంతుగా 60 శాతం నిధులు ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం ఇచ్చేది. అయితే 2020 ఏప్రిల్ నుంచి కేంద్ర ప్రభుత్వం పథకం నుంచి తప్పుకుంది. ఇదే సమయంలో బీమా కంపెనీలు కూడా ప్రీమియం 35 శాతం పెంచాయి. కేంద్రం తప్పుకోవడంతో పథకం అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై పడింది. కంపెనీలు ప్రీమియం పెంచినా, రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా.. పేదలకు అండగా నిలవాలని నిర్ణయించుకున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు ఏ మాత్రం వెనక్కు తగ్గలేదు. వైఎస్సార్ బీమా పథకం తీసుకొచ్చి.. అమలు బాధ్యత మొత్తాన్ని తన భుజాన వేసుకుంది.

వారం రోజుల్లోనే..

ప్రమాదం సంభవించినప్పుడు సకాలంలో అన్ని డాక్యుమెంట్లు అందించి రిజిస్టర్ చేసుకుంటే వారం రోజుల్లోనే బాధిత కుటుంబానికి ప్రభుత్వం బీమా సొమ్ము చెల్లింపు చేస్తోంది. 2022 ఏడాది జూన్ 16 నుంచి 2023 ఆగస్టు 15 నాటికి జిల్లాలో 232 కేసులు నమోదైతే వారిలో 155 మందికి డీబీటీ ద్వారా చెల్లింపులు జరిగాయి. అన్ని డాక్యుమెంట్లు సవ్యంగా ఉంటే సకాలంలో చెల్లిస్తున్నారు. జిల్లాలో వైఎస్సార్ బీమా పాలసీదారులు 4,48,967మంది ఉన్నారు.

సకాలంలో అందిస్తే తక్షణ చెల్లింపు

సహజ మరణం లేదా ప్రమాద మరణం జరిగిన వెంటనే వెల్ఫేర్ లాగిన్లో నమోదు చేసుకోవాలి. సహజ మరణం అయితే వారం రోజుల లోపు.. ప్రమాద మరణం అయితే 16 రోజుల లోపు క్లెయిమ్ డాక్యుమెంట్లు అప్‌లోడ్ చేయాలి. ప్రమాద మరణం అయితే ఎఫ్ఐఆర్, పంచనామా, పోస్టుమార్టం రిపోర్ట్‌లను ఆయా శాఖల నుంచి ఇన్సూరెన్స్ కాల్ సెంటర్ వారు తెప్పించుకుంటారు. అలా అందిన ఆర్ఎఫ్ఎస్ఎల్, పోలీస్ ఫైనల్ రిపోర్ట్‌లను కాల్ సెంటర్ లాగిన్ ద్వారా అప్‌లోడ్ చేస్తారు. పోలీస్, వైద్య శాఖల వారు స్పందించిన వెంటనే బీమా క్లెయిమ్‌ను త్వరితగతిన పరిష్కరిస్తారు.

బీమా వర్తింపు ఇలా..

- కుటుంబంలో ఒకరికి... ప్రధానంగా కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు ఇచ్చే వ్యక్తికి వైఎస్సార్ బీమా వర్తింపజేస్తారు.
- బీమా తీసుకునే వ్యక్తి బియ్యం కార్డులో సభ్యుడై ఉండాలి.
- 18 – 70 ఏళ్ల వయసు వారు బీమా పాలసీకి అర్హులు.
- 18– 50 ఏళ్ల వయసు వారు సహజంగా మరణించినా, 18–70 ఏళ్ల లోపు ఏదైనా ప్రమాదం జరిగి మరణించినా బీమా వర్తిస్తుంది.
- సహజ మరణానికి రూ.లక్ష ఇస్తారు. ప్రమాద మరణానికి రూ.5 లక్షలు, పూర్తి అంగవైకల్యం పొందితే రూ.5 లక్షలు, పాక్షికంగా అంగవైకల్యం పొందితే రూ.2.50 లక్షలు అందజేస్తారు.
- మరణించిన పాలసీదారుని అంతిమ సంస్కారాలకు గతంలో ఉన్న రూ.5 వేల మొత్తాన్ని కూడా ప్రభుత్వం రూ.10 వేలకు పెంచింది.

కుటుంబానికి ఆర్థిక దన్ను



బీమాలో నమోదై ప్రమాద మరణం పొందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు వారం రోజుల్లో చెల్లిస్తున్నాం. కుటుంబానికి ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉండే వ్యక్తి పేరున బీమా పాలసీ తీసుకోవాలి. ఆ వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగితే బీమా ద్వారా అందే సొమ్ము కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పిస్తుంది. వైఎస్సార్ బీమా పాలసీదారుడు మరణిస్తే విషయాన్ని సచివాలయంలోని వెల్ఫేర్ అసిస్టెంట్‌కు తెలియజేయాలి. వారు తక్షణమే అంతిమ సంస్కారానికి రూ.10 వేలు ఇస్తారు.

– లక్ష్మీపతి, డీఆర్‌డీఏ పీడీ

నేడు స్థానిక ఉప ఎన్నికల పోలింగ్

- ఒక సర్పంచ్, 8 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు

సాక్షి, అనకాపల్లి: జిల్లాలో స్థానిక ఉప ఎన్నికల పోలింగ్ శనివారం జరగనుంది. ఏకగ్రీవం, నామినేషన్లు దాఖలు కానివి మినహాయించగా..ఒక సర్పంచ్, 8 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలో రెండు సర్పంచ్ పదవులకు, 26 వార్డు మెంబర్ల పదవులకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా... చోడవరం నియోజకవర్గంలో బుచ్చెయ్యపేట గ్రామ సర్పంచ్ పదవితో పాటు వివిధ మండలాల్లో 16 వార్డు సభ్యుల స్థానాలకు ఒక్కో నామినేషన్ దాఖలైంది. దీంతో ఆయా స్థానాలు ఏకగ్రీవమైనట్టు ప్రకటించారు. రాంబిల్లి మండలం కొప్పుగొండపాలెం పంచాయతీలో 9, 10వ వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదు.

ఎన్నికల నిర్వహణకు 20 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ఎస్.రాయవరం మండలంలో కొరుప్రోలు సర్పంచ్ స్థానం, అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం పంచాయతీలో 4వ వార్డు, గొలుగొండ మండలం గాదంపాలెం పంచాయతీలో 2వ వార్డు, పరవాడ మండలం కన్నూరు పంచాయతీలో 7వ వార్డు, పాయకరావుపేట మండలం శ్రీరాంపురం పంచాయతీలో 8వ వార్డు, ఎస్.రాయవరం మండలం లింగరాజుపాలెం పంచాయతీ 5వ వార్డుకు ఎన్నికలు జరగనున్నాయి. కొన్నిచోట్ల హోరాహోరీగా ప్రచారం సాగుతోంది.

త్రిముఖ పోటీ..

మునగపాక మండలం మెలిపాక పంచాయతీలో 6వ వార్డుకు త్రిముఖ పోటీ కాగా..ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు పంచాయతీ సర్పంచ్ పదవికీ, మిగిలిన 7వార్డుల్లో ద్విముఖ పోటీ జరుగుతోంది.

వెంటనే కౌంటింగ్ ప్రారంభం

ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ఆయా పంచాయతీలు, వార్డుల్లో ఎన్నికలు జరుగుతాయి. తదనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహించి ఫలితాలు ప్రకటించనున్నారు.

అమ్మను ఆదుకుందాం

బుచ్చెయ్యపేట: వడ్డాది గ్రామంలో ఓ నిండు గర్భిణి చేయూత కోసం ఎదురుచూస్తోంది. పేదరాలైన బేర కొండాజీ అనే మహిళకు తల్లిదండ్రులెవరూ లేకపోవడంతో అత్తతో కలిసి నెయ్యిలవీధిలో అద్దె ఇంట్లో ఉంటోంది. మద్యానికి బానిసైన భర్త ఆమె పోషణను పట్టించుకోకపోవడంతో అర్ధాకలితో రక్తహీనతతో బాధ పడుతోంది. అవగాహన లేక మాడుగుల మండలంలో ఉన్న కన్నవారి రైస్ కార్డు నుంచి పేరు తొలగించుకొని, కొత్త కార్డు తీసుకోకపోవడంతో ఆమెకు అంగన్‌వాడీ కేంద్రం నుంచి పౌష్టికాహారం అందడం లేదు. ప్రస్తుతం ఆమెకు 6 గ్రాముల రక్తం ఉండటంతో ప్రసవం కష్టమవుతుందని, తల్లీ బిడ్డలకు ప్రమాదమని వైద్యులు తెలిపారు. సెప్టెంబర్ 12 ఆమె డెలివరీ తేదీ. అధికారులు, దాతలు ముందుకొచ్చి ఆదుకుంటే ఓ తల్లీ, బిడ్డ ప్రాణాలు నిలబడతాయి.

రూ.కోటితో 'విక్టోరియా'లో సోలార్ వెలుగులు

- ముందుకొచ్చిన ఏఎంఎన్ఎస్ఎల్ కంపెనీ
- తొలి విడతగా రూ.30 లక్షలు అందజేత



కలెక్టర్ మల్లికార్జునకు రూ.30 లక్షల చెక్కు అందజేస్తున్న ఏఎంఎన్ఎస్ఎల్ ప్రతినిధులు

మహారాణిపేట: ఉత్తరాంధ్ర జిల్లాల్లోని ఏకైక ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి అయిన ఘోషాస్పత్రి(విక్టోరియా)లో సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ఆర్సెలర్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్(ఏఎంఎన్ఎస్ఎల్) ముందుకొచ్చింది. ఆస్పత్రిలో మొత్తం సోలార్ వెలుగులకు అవసరమైన రూ.కోటి భరించేందుకు సమ్మతిని తెలియజేసింది. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ మల్లికార్జునను ఏఎంఎన్ఎస్ఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రవీంద్రనాథ్, కంపెనీ హెచ్ఆర్ హెడ్ డి.ఎస్.వర్మ కలిసి సమ్మతి పత్రాన్ని అందజేశారు. సీఎస్సార్‌లో భాగంగా తొలి విడతగా రూ.30 లక్షల చెక్కును కలెక్టర్‌కు అందజేశారు. ఈ కంపెనీ ఇప్పటికే కేజీహెచ్‌లో సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేయడానికి రూ.50 లక్షలు అందజేసింది. సీఎస్సార్ బ్లాక్ రూఫ్‌టాప్‌పై ప్రస్తుతం సోలార్ పలకలను అమర్చుతున్నారు. వచ్చే నెల 30వ తేదీ నాటికి ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తవుతాయి.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు



జూనియర్ లెక్చరర్లను క్రమబద్ధీకరించాలని కోరుతూ డీఆర్వోకు వినతిపత్రం



హోంగార్డు భార్య హైమాకు రూ.2 లక్షల ఆర్థికసాయం అందజేత

- గ్రీవెన్స్‌లో అర్జీలు స్వీకరించిన డీఆర్వో అనిత

తుమ్మపాల: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తోందని డీఆర్వో అనిత తెలిపారు. కలెక్టరేట్ వీసీ హాలులో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆమె అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు తెలియజేసిన సమస్యలను ఆయా శాఖల, ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రతి నెలా మూడవ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఉద్యోగుల గ్రీవెన్స్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ వారం జరిగిన కార్యక్రమంలో మొత్తం ఎనిమిది అర్జీలు స్వీకరించినట్టు ఆమె తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మినిమం టైమ్ స్కేల్ లెక్చరర్లుగా పనిచేస్తున్న తమను కూడా కాంట్రాక్ట్ ఉద్యోగులు మాదిరిగా క్రమబద్ధీకరించాలని కోరుతూ ఏపీ స్టేట్ వొకేషనల్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు డీఆర్వోకు వినతిపత్రం అందించారు.

ఎస్పీ కార్యాలయంలో...

అనకాపల్లిటౌన్: స్థానిక ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ కె.వి.మురళీకృష్ణ దృష్టికి జిల్లాలో పోలీసు సిబ్బంది ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను తీసుకువచ్చారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆయన వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

విధి నిర్వహణలో మృతి చెందిన హోంగార్డు సబ్బవరపు కుమారస్వామి భార్య హైమాకు ఎస్పీ కె.వి.మురళీకృష్ణ శుక్రవారం రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కుమారస్వామి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుడు కుమారస్వామి భార్యాపిల్లలకు పోలీసుశాఖ నుంచి రావాల్సిన అన్ని ప్రయోజనాలను త్వరగా అందించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు. హైమాకు హోంగార్డు ఉద్యోగం కల్పించేందుకు ఉన్నతస్థాయి అధికారులతో చర్చిస్తామన్నారు. జిల్లా అదనపు ఎస్పీ(పరిపాలన) బి.విజయ్‌భాస్కర్, నర్సీపట్నం సబ్‌డివిజన్ అదనపు ఎస్పీ అధిరాజ్ సింగ్‌రాణా, పరవాడ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, సీఐలు పి.రంగనాథం, ఎస్.లక్ష్మణ్‌మూర్తి, ఎం.సతీష్, ఎస్ఐలు అల్లు వెంకటేశ్వర్లు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణం .. శోభాయమానం



సింహవల్లీ తాయారు సన్నిధిలో లక్ష కుంకుమార్చన నిర్వహిస్తున్న అర్చకులు



కనకమహాలక్ష్మి అమ్మవారికి క్షీరాభిషేకం చేస్తున్న భక్తులు

- కనకమహాలక్ష్మి సన్నిధిలో శ్రావణలక్ష్మి పూజలు
- వాసవీ మాత సన్నిధిలో 108 గోత్ర ఋషి పూజలు
- సింహవల్లీ తాయారుకు లక్ష కుంకుమార్చన

డాబాగార్డెన్స్(విశాఖ దక్షిణం): శ్రావణమాసం తొలి శుక్రవారం అమ్మవారి ఆలయాలన్నీ భక్తులతో కళకళలాడాయి. కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం 8గంటలకు నిర్వహించిన శ్రావణలక్ష్మీ పూజల్లో 176 మంది భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ వరుదు కల్యాణి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. వేద ఆశీర్వచనం అనంతరం అమ్మవారి ప్రసాదం అందించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు, ఏఈవో కె.తిరుమలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో..

పాతనగరం కురుపాం మార్కెట్ సమీపంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతో అలంకరించారు. వేకువజామున మూలవిరాట్‌ను 108 ద్రవ్యాలతో, పండ్ల రసాలతో అభిషేకించారు. పట్టు వస్త్రాలతో అలంకరించిన అనంతరం 108 స్వర్ణ పుష్పాలతో పూజలు చేశారు. ఆలయం మండపంలో నిర్వహించిన సామూహిక 108 గోత్ర రుషిపూజల్లో 250మంది మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ సంఘం అధ్యక్షుడు ఆరిశెట్టి దినకర్, గ్రంధి రామకృష్ణారావు, దేవస్థాన పురోహితుడు ఆర్‌బీబీ కుమారశర్మ, సుగ్గు శివకుమార్, ఆలయ శ్రావణమాస ఉత్సవ కమిటీ చైర్‌పర్సన్ వేదా కవిత, కొత్తా సాహిత్య తదితరులు పాల్గొన్నారు.

సింహగిరిపై ప్రత్యేక పూజలు

సింహాచలం: సింహగిరిపై శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో కొలువుదీరిన సింహవల్లీ తాయారు అమ్మవారికి లక్ష కుంకుమార్చన పూజ చేశారు. ఉదయం 7 గంటల నుంచి 9గంటల వరకు అర్చకులు ఈ పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సువర్ణ అమ్మవారు, చతుర్భుజ తాయారు అమ్మవార్ల ఉత్సవమూర్తులను సింహవల్లీ తాయారు ప్రాంగణంలో సింహాసనంపై కొలువుదీర్చి లక్ష నామాలను పఠిస్తూ, పది ఆవృతులతో కుంకుమ పూజ చేశారు. విశేషంగా హారతులు అందజేశారు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రాలు, కుంకుమ అందజేశారు. స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహిత్ అలంకరి కరి సీతారామాచార్యులు, అర్చకులు గిరి, శ్రీకాంత్, అధ్యాపకులు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఏఈవో భ్రమరాంబ, సూపరింటెండెంట్ సునీల్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అమ్మవారి సన్నిధిని పుష్పాలతో విశేషంగా అలంకరించారు. సాయంత్రం సింహవల్లీ తాయారు సన్నిధిలో సహస్ర నామార్చన చేశారు. అనంతరం సువర్ణ అమ్మవారు, చతుర్భుజ తాయారు ఉత్సవమూర్తులను పల్లకిలో కొలువుదీర్చి, ఆలయ మాడ వీధిలో తిరువీధి ఉత్సవం నిర్వహించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



క్లుప్తంగా

గెడ్డలో పడి వృద్ధుడి మృతి

గొలుగొండ: మండలంలోని జోగుంపేట సమీపాన దారగెడ్డలో వృద్ధుడు పడి మృతి చెందాడు. అతను నర్సీపట్నం మండలం సుబ్బారాయిడుపాలేనికి చెందిన ఎస్. తాతీలు (65)గా గుర్తించారు. ఈ నెల 16న గొలుగొండ మండలం కొత్త మల్లంపేటలో తన పొలం చూడటానికి వచ్చాడు. అప్పటి నుంచి జాడ లేకపోవడంతో కుటుంబ సభ్యులు మంగళవారం సాయంత్రం నర్సీపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో గెడ్డలో మృతదేహం కనిపించడంతో స్థానికులు సమాచారం మేరకు ఎస్‌ఐ నారాయణరావు వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. ఇక్కడ బహిర్భూమికి వెళ్లడంతో కాలుజారి గెడ్డలో జారిపడి ఉంటాడని భావిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతదేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

వ్యక్తిపై కత్తితో దాడి

పాయకరావుపేట: మండలంలో పీఎల్ పురం గ్రామానికి చెందిన ఓ పత్రికా విలేకరి అడపా తమ్మారావు అలియాస్ బాబ్జిని కత్తితో పొడిచి గాయపరిచినట్లు ఎస్‌ఐ ఎస్.రమేష్ శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి నామవరం గ్రామ సమీపాన జాతీయ రహదారి పక్కన దశరథ్ దాభా దగ్గరలో రిపోర్టర్ బాబ్జితో పాయకరావుపేట గ్రామానికి చెందిన అనిల్‌కుమార్, శ్రీను గొడవ పడ్డారన్నారు. వారిలో అనిల్‌కుమార్ బాబ్జిని కత్తితో పొడిచి గాయపర్చినట్లు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం యలమంచిలి కోర్టుకు తరలించామన్నారు.

‘హాకి’న్ ఇండియా శైలజ

అదొక కుగ్రామం.. వ్యవసాయమే జీవనాధారంగా బతికే ఆ గ్రామానికి చెందిన రైతు బిడ్డ తర్రా శైలజ హాకీ గోల్ కీపర్‌గా రాణిస్తోంది. సరైన రవాణా సదుపాయం లేని గ్రామం నుంచి ఓ వైపు చదువులో ప్రతిభ చాటుతూ.. మరోవైపు జాతీయ స్థాయి హాకీ పోటీల్లో తన సత్తా చాటడానికి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో ఎ. భీమవరం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- గోల్ కీపర్‌గా రాణిస్తున్న ఎ.భీమవరం విద్యార్థిని
- జాతీయ స్థాయి సబ్ జూనియర్ పోటీలకు సన్నద్ధం


హాకీలో గోల్‌కీపర్ రాణిస్తున్న శైలజ



ఒడిశాలో హాకీ పోటీల్లో శైలజకు నిర్వాహకులు అందించిన సర్టిఫికెట్

కె.కోటపాడు: మండలంలోని ఎ.భీమవరం గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థిని తర్రా శైలజ (16) జాతీయ స్థాయి హాకీ పోటీలు సిద్ధమవుతోంది. ఈ ఏడాది మే నెలలో ఒడిశాలో జరిగిన 13వ ఇండియన్ సబ్ జూనియర్ ఉమెన్ నేషనల్ చాంపియన్ షిప్–2023 హాకీ పోటీల్లో రాష్ట్ర జట్టు తరపున గోల్‌కీపర్‌గా పాల్గొంది. దీంతోపాటు పంజాబ్, మణిపూర్, గుజరాత్ రాష్ట్రాల్లో జరిగిన హాకీ పోటీల్లో గోల్‌కీపర్‌గా ఉత్తమ ప్రతిభ చూపింది. దీన్ని గుర్తించి ఆమెను జాతీయ స్థాయి సబ్ జూనియర్ హాకీ పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. జాతీయ సబ్ జూనియర్ హాకీ పోటీల్లో గోల్‌కీపర్‌గా మరింతగా రాణించేందుకు ఈ నెల 21 నుంచి ఒడిశాలోని రూర్కెలాలో నెల రోజుల పాటు, ఢిల్లీలో మరో రెండు వారాల పాటు శిక్షణను పొందేందుకు వెళ్లనుంది.

కడప స్పోర్ట్స్ స్కూల్‌లో విద్యాభ్యాసం

గ్రామంలో వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న తల్లిదండ్రులు తర్రా సత్యారావు, ఆదిలక్ష్మిల రెండో కుమార్తె శైలజకు చిన్నప్పటి నుంచి క్రీడా రంగంపై విపరీతమైన మక్కువ ఉండేది. ఈ క్రమంలో పాఠశాలలో నిర్వహించే పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటేది. దీన్ని గమనించిన ఉపాధ్యాయుల సూచన మేరకు 2016లో విశాఖపట్నం పోలీస్ గ్రౌండ్‌లో కడప స్పోర్ట్స్ స్కూల్‌కు నిర్వహించిన అర్హత పరీక్షల్లో ప్రతిభ చూపి ఎంపికైంది. అక్కడ నాలుగు ఈ ఏడాది ఏప్రిల్ వరకు పదో తరగతి వరకు విద్యాభాసం పూర్తి చేసింది. పది పరీక్షల్లో 420 మార్కులు సాధించి ప్రస్తుతం చోడవరం ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. స్పోర్ట్స్ స్కూలులో ఐదో తరగతి చదువుతున్నప్పుడు గోల్‌కీపర్‌గా హాకీ పోటీల్లో పాల్గొనేది. అందులో శైలజ చురుకుదనాన్ని చూసిన స్పోర్ట్స్ స్కూల్ నిర్వాహకులు ఆమెను మరింతగా క్రీడలో రాణించేందుకు ప్రత్యేక శిక్షణ అందించారు.

గ్రామస్తుల హర్షం..

ఎ.భీమవరం గ్రామానికి చెందిన తర్రా శైలజ జాతీయ స్థాయి సబ్ జూనియర్ హాకీ జట్టులో గోల్ కీపర్ స్థానానికి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకువచ్చిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ హాకీ జట్టులో గోల్ కీపర్‌గా మరింతగా రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

వివిధ పోటీల్లో సాధించిన అవార్డులు

- 2018లో పశ్చిమ గోదావరి జిల్లాలో రాష్ట్ర స్థాయి జూనియర్ హాకీ పోటీల్లో పాల్గొంది. ఇందులో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా హాకీ జట్టు తరఫున గోల్డ్ మెడల్ సాధించింది.
- 2019 రాష్ట్ర స్థాయి జూనియర్ హాకీ పోటీల్లో పాల్గొని తూర్పుగోదావరి జిల్లాలో గోల్డ్ మెడల్, కర్నూలు జిల్లా నంద్యాలలో సిల్వర్ మెడల్ సాధించి పెట్టింది.
- ఈ ఏడాది జనవరి యలమంచిలిలో రాష్ట్ర స్థాయి పోటీల్లో అనకాపల్లి జిల్లా జట్టు తరపున పాల్గొని గోల్డ్ మెడల్ సాధించింది. ఇందులో బెస్ట్ గోలీ అవార్డు ఆఫ్ ది టోర్నమెంటు పొందింది.

రాబోయే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీదే విజయం

- సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- నియోజకవర్గ స్థాయి సచివాలయ కన్వీనర్ల సమావేశంలో డిప్యూటీ సీఎం బూడి


మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు


సమావేశానికి హాజరైన సచివాలయ కన్వీనర్లు, నాయకులు

దేవరాపల్లి: రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా రాజకీయాలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో సైతం పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. సీఎం జగన్ విప్లవాత్మక పాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. దేవరాపల్లి మండలం తారువ వైఎస్సార్ ఆడిటోరియంలో మాడుగుల నియోజకవర్గ స్థాయి వైఎస్సార్‌సీపీ గ్రామ సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ మండల కన్వీనర్లతో విస్తృత స్థాయి సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ నాలుగేళ్లలో సీఎం జగన్ చేసిన సంక్షేమ, అభివృద్ధిని క్షేత్ర స్థాయిలో ప్రజలకు మరో మారు వివరించాలని సూచించారు. 2024 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సమష్టిగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గంలో ఇంకా మిగిలిన గ్రామాలకు సైతం త్వరలో రోడ్లు నిర్మిస్తామన్నారు. సంక్రాంతిలోగా ప్రతీ ఇంటికి కుళాయి నీటిని అందిస్తామన్నారు. అభివృద్ధిని చూసి నియోజకవర్గంలో పలువురు టీడీపీ కార్యకర్తలు సైతం అభినందిస్తున్నారని, ఇటీవల ఆ పార్టీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరడమే ఇందుకు నిదర్శనమన్నారు. మాడుగులలో 2014, 2019 ఎన్నికల్లో కంటే భారీ మెజార్టీతో మూడో సారీ వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమన్నారు. ప్రతీ ఇంటికి వెళ్లి ధైర్యంగా ఓటు అడిగే హక్కు మనకే ఉందన్నారు. హింసను ప్రేరేపిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్న చంద్రబాబుకు సైతం కుప్పంలో ఓటమి తప్పదన్నారు. వలంటీర్ వ్యవస్థపై దుష్ప్రచారం చేస్తున్న చంద్రబాబుకు, దత్తపుత్రుడు పవన్‌కు కల్యాణ్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ మాడుగుల నియోజకవర్గ పరిశీలకుడు ఉరుకుటి అప్పారావు, దేవరాపల్లి, మాడుగుల జెడ్పీటీసీలు కర్రి సత్యం, కిముదు రమణమ్మ, కె.కోటపాడు ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, మాడుగుల వైస్ ఎంపీపీ తాళ్లపురెడ్డి రాజారామ్, మండలాధ్యక్షుడు బూరె బాబూరావు, నాలుగు మండలాల జేసీఎస్ కన్వీనర్లు కె.వి.రమణ, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఏటుకూరి రాజేష్, ఈర్లె చైతన్య, లాలం జానకీరామ్ పాల్గొన్నారు.

ఎస్సీ నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యం

- ఎస్సీ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ


ఎస్సీ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీతో వీసం రామకృష్ణ

నక్కపల్లి: రానున్న ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో వైఎస్సార్ సీపీ విజయకేతనం ఎగుర వేస్తుందని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పెదపాటి అమ్మాజీ తెలిపారు. శుక్రవారం ఆమె నక్కపల్లి పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు వీసం రామకృష్ణతోపాటు పలువురు ముఖ్య నాయకులను కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్ణయించామన్నారు. దీనిలో భాగంగా పాయకరావుపేట నియోజకవర్గంలో పర్యటించి మండలాల వారీగా ఏయే కార్యక్రమాలు చేపట్టాలనే దానిపై అధ్యయనం చేస్తున్నామన్నారు. దళితుల సంక్షేమం ఒక్క జగన్‌తోనే సాధ్యమన్నారు. 2019 ఎన్నికల్లో రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో అన్ని ఎమ్మెల్యే పదవులను వైఎస్సార్ సీపీ గెలుచుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ ఇదే ప్రభంజనం కొనసాగించేలా జగనన్న ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో దళితులకు సరైన న్యాయం జరగలేదన్నారు. ఆ పార్టీని వారు నమ్మే స్థితిలో లేరన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మల మడక నాగమణి, సర్పంచ్‌లు సాదిరెడ్డి శ్రీను, తళ్ల భార్గవ్, సీనియర్ నాయకులు మనబాల తాతారావు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

22 కేజీల గంజాయి స్వాధీనం

- ఒకరి అరెస్టు, మరో నలుగురి పరారీ

అనకాపల్లి టౌన్: మండలంలో ఊడేరు గ్రామం వద్ద శుక్రవారం గ్రామీణ ఎస్‌ఐ నర్సింగరావు 22 కేజీల గంజాయితోపాటు రెండు మోటారు సైకిళ్లు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం.. చోడవరం–అనకాపల్లి రహదారిలో ఊడేరు కూడలి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, గంజాయి తరలిస్తున్న ఐదుగురు నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేశారు. వారిలో అల్లూరి జిల్లా డి.సోలములు గ్రామానికి చెందిన వంతల చిన్నబ్బాయిని పట్టుకున్నారు. మరో నలుగురు తప్పించుకుని పారిపోయారు. పట్టుబడిన వ్యక్తి నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.27,500 ఉంటుందని, పరారైన వ్యక్తుల గురించి విచారిస్తున్నట్టు ఎస్‌ఐ చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో ఏడుగురికి గాయాలు

కశింకోట: మండలంలోని బయ్యవరం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు గాయపడ్డారు. మాకవరపాలెం నుంచి అచ్యుతాపురం వద్ద ఎస్‌ఈజెడ్‌లో బ్రాండెక్స్ పరిశ్రమకు ఉద్యోగులు, వర్కర్లను తీసుకెళుతున్న బస్సు బయ్యవరం వద్దకు వచ్చేసరికి ముందు వెళ్తున్న వ్యాన్ సడన్‌గా ఆగడంతో అదుపు తప్పి దాన్ని ఢీకొట్టింది. దీంతో బస్సులో ఏడుగురికి గాయాలైనట్లు స్థానికులు తెలిపారు. వారిని ఇతర వాహనంలో అనకాపల్లి ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై తమకు ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు. గాయాలు చిన్నవిగా సమాచారం తెలిసిందన్నారు.

పక్షులతో విమాన రాకపోకలకు ఆటంకం


మాట్లాడుతున్న కలెక్టర్ మల్లికార్జున

- ఎయిర్‌పోర్ట్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి
- కలెక్టర్ మల్లికార్జున ఆదేశం

దొండపర్తి: విశాఖ విమానాశ్రయ పరిసరాలు, పర్యావరణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మతో కలిసి శుక్రవారం సివిల్ అడ్మినిస్ట్రేషన్, ఇండియన్ నేవీ, పోర్ట్ ట్రస్ట్, జీవీఎంసీ, ఎయిర్ పోర్ట్ అథారిటీ ప్రతినిధులతో ఎయిర్‌ఫీల్డ్ ఎన్విరాన్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. రన్‌వేలో నీటి నిల్వ, పరిసరాల్లో చెత్త డంపింగ్, పక్షుల కారణంగా ప్రమాదాలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా పక్షుల కారణంగా విమానాల ప్రమాదాల సంఖ్య పెరిగిందన్నారు. 2021లో 1,430 కాగా ఇపుడు ఆ సంఖ్య 2174కు పెరిగి ఆందోళన స్థాయికి చేరిందని వెల్లడించారు. విశాఖ విమానాశ్రయ ప్రాంతం పూర్తిగా జనసాంద్రత కలిగిన ప్రాంతాలతో ఉన్నందున అధిక వ్యర్థాలు చేరుతున్నాయని తెలిపారు. మేహాద్రి గెడ్డ కాలువలో కోళ్లు, మేకల మాంసపు వ్యర్థాలు వేస్తున్నారని, ఈ ప్రాంతాలు పక్షులు, కుక్కలు, పందులకు ఆవాసాలుగా మారుతున్నాయని చెప్పారు. దీని కారణంగా పక్షుల సంతతి పెరిగి విమాన రాకపోకలకు తరచుగా ఆటంకం కలిగిస్తున్నాయన్నారు. విమానాశ్రయం చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, మాంసపు దుకాణాలను తొలగించాలని, పారిశుధ్య పనులు చేపట్టాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. క్లాప్ వాహనాల ద్వారా ఎప్పటికప్పుడు వ్యర్థాలను తరలించాలన్నారు. భారీ వర్షాలకు మేహాద్రిగెడ్డ, కొండగెడ్డల నీరు విమానాశ్రయంలోకి రాకుండా తగిన నిర్మాణాలు, పూడికతీత పనులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్ట్ ప్రాంగణంలో నీటి నిల్వకు గల కారణాలను ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతర్గతంగా ఉన్న మూడు కాలువలను సక్రమంగా నిర్వహణ చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీకి సూచించారు. కొండగెడ్డ పూడిక తీతకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఐఎన్ఎస్ డేగ కెప్టెన్ రాజ్‌కుమార్ పొదర్ మాట్లాడుతూ ఆర్.కె. బీచ్ ప్రాంతంలో విమానాల రాక సమయంలో లేజర్ లైట్స్ కారణంగా ఇబ్బందులు కలుగుతున్నాయని, వీటిని అదుపు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పక్షుల వల్ల విమానాలకు ప్రమాదం పొంచి ఉందని, ఎయిర్ పోర్ట్ పరిసరాలు చుట్టూ వ్యర్థాలు చేరకుండా సంబంధిత శాఖల ద్వారా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో విమానాశ్రయ డైరెక్టర్ ఎస్.రాజారెడ్డి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

తండ్రి మందలింపుతో కుమారుడు అదృశ్యం

అనకాపల్లి టౌన్: తండ్రి మందలించడంతో మనస్తాపం చెందిన కుమారుడు కనిపించకుండా పోయిన ఘటన పట్టణ పోలీసు స్టేషన్ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ సింహాచలం వివరాల ప్రకారం.. గవరపాలెంకు చెందిన కర్రి అచ్చియ్యనాయుడుకు వివాహమైనప్పటికీ ఇతరులతో అస్తమానం ఫోన్లో మాట్లాడడం సరికాదని తండ్రి నర్సింగరావు మందలించాడు. దీంతో గురువారం ఇంటి నుంచి వెళ్లిపోయిన కుమారుడు తిరిగి రాలేదని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ చెప్పారు.

మార్గదర్శిలో రెండో రోజూ సీఐడీ సోదాలు

దొండపర్తి/సీతంపేట: విశాఖలోని మార్గదర్శి చిట్‌ఫండ్ కార్యాలయాల్లో సీఐడీ అధికారులు రెండో రోజు కూడా సోదాలు నిర్వహించారు. చిట్స్ నిర్వహణలో లోటుపాట్లు ఉన్నట్లు గుర్తించడంతో మరింత లోతుగా తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. సీఐడీ అధికారులతోపాటు రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, విజిలెన్స్ అధికారులు కూడా రికార్డులు, చిట్‌దారుల వివరాలు, బ్యాలెన్స్ షీట్లు, ఇతర డాక్యుమెంట్లను పరిశీలించారు. వీటికి సంబంధించిన విషయాలపై కార్యాలయాల ఉద్యోగులను ప్రశ్నించినట్లు సమాచారం.

ఘనంగా యువజనోత్సవాలు



అలరించిన నృత్యాలు

కొమ్మాది: రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రుషికొండ గాయత్రి విద్యా పరిషత్‌లో జిల్లాస్థాయి యువజనోత్సవాలు ఘనంగా జరిగాయి. యువతలోని ప్రతిభను వెలికి తీసేందుకు ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కళాకారులు ప్రదర్శించిన జానపద నృత్యాలు, ఆలపించిన గీతాలు అందరినీ అలరించాయి. స్టోరీ రైటింగ్, పోస్టర్ మేకింగ్, ఫొటోగ్రఫీ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. నాన్ కాంపిటేటివ్ ఈవెంట్స్‌లో డిజిటల్ ఇండియా, లైఫ్ మిషన్, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల్లోనూ పోటీలు జరిగాయి. కళాశాల ప్రిన్సిపాల్ ప్రగడ రాజు గణపతి, ఎస్.రజిని, బీవీఆర్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

కాపలాదారు అనుమానాస్పద మృతి


లాజర్ మృతదేహం

రాంబిల్లి: మండలంలోని కొత్తూరు వద్ద వ్యవసాయ క్షేత్రంలో కాపలాదారుగా పనిచేస్తున్న మర్లపూడి లాజర్(45) అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఎస్‌ఐ దీనబంధు వివరాల ప్రకారం.. కొత్తూరు పాత వంతెన వద్ద వ్యవసాయ క్షేత్రంలో పాయకరావుపేట మండలం పెద రామభద్రపురం గ్రామానికి చెందిన లాజర్ కాపలాదారుగా పనిచేస్తున్నాడు. శుక్రవారం ఇక్కడ షెడ్ సమీపంలో మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. వీఆర్‌ఏ ఇచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి ఎస్‌ఐ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శరీరంపైనా తల వెనుక భాగంలోనూ గాయాలు ఉండటంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ పేర్కొన్నారు. లాజర్‌కు భార్య లక్ష్మితోపాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

అన్నవరం దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా సుందర్రావు


సుందర్రావును అభినందిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

పాయకరావుపేట: కాకినాడ జిల్లా అన్నవరం వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం పాలక మండలి సభ్యుడిగా పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు దోమాడ సుందర్రావు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. పాయకరావుపేట నుంచి పార్టీ శ్రేణులతో బైక్‌ల ర్యాలీగా బయలుదేరి అన్నవరం దేవస్థానానికి చేరుకున్నారు. అక్కడ పాలక మండలి సభ్యుడిగా సుందర్రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన్ను ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీను, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా, పార్టీ మండలాధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, పాయకరావుపేట సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్, వైస్ ఎంపీపీ పల్లేల స్వామి ఘనంగా సత్కరించారు.

APS RTC
టెండరు ప్రకటన
... https://apsrtc.ap.gov.in లో tenders ... APSRTC ...
No. JA/797(06)/2023-OPTC/AKP, తేది 16-08-2023

ATCHUTAPURAM EFFLUENT TREATMENT LIMITED
CIN No. U41000AP2016PLC103829
ADMIN. OFFICE : Ground Floor, One Stop Service Center, APIIC Industrial Estate (APSEZ), ATCHUTAPURAM - 531 011, Contact : 9533309496, Email : admin@aetltd.org
Notice Inviting Sealed Bids
Name of the Work : Supply of Indonesian Coal of 1500 Metric Tonnes.
Sealed bids invited in two cover system from interested bidders for supply of Indonesian coal to M/s. AETL, Atchutapuram Interested bidders may collect the Bid Documents by paying documents fees of Rs. 2360/- in the form of DD in favour of "ATCHUTAPURAM EFFLUENT TREATMENT LIMITED" payable Visakhapatnam from 19/08/2023 to 25/08/2023 latest by 15:00 Hrs at our ADMIN OFFICE. Last Date for receipt of sealed Tenders / Quotations is 25/08/2023 latest by 15:30 hrs.
Managing Director
M/s. AETL, Atchutapuram

సాక్షి క్లాసిఫైడ్స్

Education

ONLINE DEGREE
Online Degreee / MBA Admissions Open in Govt. Univ. Failed or Discontinued Students Can Complete their Degree. Eligible for all Govt. Jobs. Ph : 79972 96796 [V- 11670]

ONE SITTING
One Sitting : 10th, Inter, Degree (All), PG (All), BBA, BCA, MBA, MCA, Dip. Engg., B.Tech, M.Tech, Dip. VET, Nursing, Pharmachy, B.Ed, Ph.D from Govt. Recog. Univs. Ph : 83417 74299 [V- 794480]

Real Estate

FLAT FOR SALE
1290 Sft Builtup Area & 100 ft Parkings 4th Floor, Unit No-501 in Viswanadh Avenue S-V-18, Madhurawada Village GVMC Area Construction Complete Interest Buyers Cont : 88008 80757 [V- 794694]
3 BHK Premium Luxury Flats 1387 Sft. & 1493 Sft. at Dasapalla Layout Yendada. Ready to Occupy with Bank Loans. No GST. Ph : 98489 74777 [V- 776783]
2 BHK (GF) 55 Sqyds Share 625 Sft. Flat S/F 40 Feet Road Near Govt. Hospital and Purushottapuram Bus Stop. 32 Lakshs. Ph : 98486 51816 [V-797258]
Ultra Luxury Ready to Occupy 3BHK Flats for Re Sale at RK Beach, Beach Facing Project beside Novotel Hotel. Contact: Laxmi 9052410253 [H-788554]
3BHK Flat Gated Society North Facing 9 years Old at Purushottapuram. Ph : 9866327757 [HA-4430]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

పామ్ ఆయిల్ తోట అమ్మకం
తాళ్లపాలెం నుండి నర్సీపట్నం వెళ్ళే రోడ్‌లో కొండల అగ్రహారం గ్రామంలో R&B రోడ్డుకు 20 మీటర్ల దూరంలో ఏలేరు కాలువ గట్టుకు ఆనుకొని 2 ఎకరాల 77 సెంట్లు పామ్ ఆయిల్ తోట చుట్టూ ఫెన్సింగ్, గేటు, 2 బోర్లు, Agl. కనెక్షన్‌తో అమ్మకమునకు కలదు. సెంటు 1,20,000/- మాత్రమే (నెగోషియబుల్).
79898 07325, 89783 38036

HOUSE FOR SALE
వేపగుంట జంక్షన్ నుండి 300 మీ. దూరంలో (పెందుర్తి వెళ్ళే వైపు) మెయిన్‌రోడ్‌లో రెండు అంతస్తుల గల ఇల్లు మరియు ఒక షాపు అమ్మకానికి కలదు. ఫోన్ : 96425 28922, 98856 65697 [V- 797283]

PLOT FOR LOAN
PLOTS ON LOAN : VMRDA/VUDA ప్లాట్లు లోన్ సదుపాయముతో అమ్మకమునకు కలవు. ఆనందపురం ఫ్లవర్ మార్కెట్ రోడ్, రెడీ టు కన్‌స్ట్రక్షన్. ఫోన్: 73308 11149 [V- 2809]

PLOT FOR SALE
GVMC పరిధి 4 లక్షలకే 100 గజాలు. 150, 200 గజాలు – 50 బిట్లు కలవు. స్టీల్‌ప్లాంట్‌కి 7 కి.మీ.దూరంలో, EMI సదుపాయం కలదు. ఫోన్ :73864 14017, 70936 32399 [V- 794481]
లంకెలపాలెం – అనకాపల్లి హైవేకి ఆనుకొని మారేడుపూడి జంక్షన్‌లో కమర్షియల్ స్థలం 326, 658 గజాలు (NF). నర్సీపట్నం – బలిఘట్టంలో అప్పటిలో 195 గజాలు, 2 రోడ్ల కార్నర్, 40 అ॥రోడ్డు. పెందుర్తి దగ్గర గండిగుండంలో 115 గజాలు. ఫోన్ : 98851 66445 [V- 797282]
VMRDA / VUDA అప్రూవ్డ్ ఇల్లు వెంటనే కట్టుకొనుటకు Plots విజయనగరం – ఆనందపురం హైవేకి 3 మినిట్స్ మరియు భోగాపురంలో కూడా కలవు. 6 గ్రా॥ Gold Free. ఫోన్ : 73867 21402 [V-2793]

RENT / SALE
NAD జంక్షన్, శాంతినగర్. 3150 Sq.Feet (or) 1495 Sq.Feet. గ్రౌండ్‌ఫ్లోర్, కమర్షియల్ ప్లాట్ సేల్‌కి లేదా అద్దెకు కలదు. సంప్రదించండి : 90102 45443, 94944 02045 [V- 2651]

R/E WANTED
ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థకు 1.25 ఎకరాల స్థలంలో 40 వేల చదరపు అడుగుల బిల్డింగ్ గాజువాక, కూర్మన్నపాలెం, సుజాతనగర్, పెందుర్తి పరిసరాలలో లీజు పద్ధతిలో కట్టి ఇచ్చుటకు ఆసక్తి గలవారు సంప్ర : 81799 79326 [V-10972]

TO-LET COMMERCIAL
Commercial Space 1200 Sft Ground & 1st Floors For Rent East / South Facing @ Bank Street, VMRDA Complex, Muralinagar. Ph : 91584 74614 [V- 6636]

Services

BUSINESS OFFER
అద్భుతమైన వ్యాపార అవకాశం Smart work Change your life style achieve your dreams earn extra income P/F time, M/F / Rtd. వారు డబ్బులు సంపాదించాలని కోరిక పనిచేయడానికి తీరిక ఓపిక ఉన్నవారు ఫోన్ : 81064 61596 [V- 6321]

GOLD LOANS
లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 10987]
బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-788204]

OLD AGE HOME
Elder Home గాజువాక & అప్పుఘర్‌పాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 794693]

SEPTIC TANK CLEAN
విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2096]
సుధాకర్ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్స్ హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా 10 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 98488 06516, 90149 03518 [V-2091]

Wanted
Wanted Site Engineer and Supervisors, Qlf : B.E / B.Tech (Electrica & Civils) & Any Graduate Contact : 70329 02312 [V- 797281]

ప్రముఖుల ఇళ్ళ వద్దనే వుండి వృద్ధులను, బెడ్ పేషెంట్స్‌ను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం 14-20K, వసతి +భోజనం VJA ✆ 91608 35559,78158 35561 [B-330]
Now Hiring Sales Staff, SRI Mahalaxmi Jewellers & Pearls, Jubilee Hills, Hyderabad. Join our Prestigious group for growth. Male Candidates only. Execullent pay. Ph: 9000703311, 9100112221, 9441436385. [HA-11739]
కైలాసగిరి రోడ్డు దగ్గర మిల్క్ బూత్ & ఎండాడలో జనరల్ స్టోర్‌లో పార్ట్ టైమ్ వర్క్ చేయుటకు సేల్స్ బాయ్స్ & గర్ల్స్ కావలెను. 7 గంటల డ్యూటీ, టైమింగ్స్ : 2 to 9 PM, జీతం : 7,000/-, కైలాసగిరి & ఎండాడ పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. ఫోన్ : 85009 32496, 73964 62489 [V- 797275]
సెక్యూరిటీ గార్డ్స్ (M) : వైజాగ్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం : 12 గం॥ డ్యూటీ 10 వేలు నుంచి 12 వేలు వరకు. అర్హత : టెన్త్ పాస్. రూం ఫ్రీ. ఫోన్ : 77804 78285, 83092 89784 [V- 2088]
కావలెను : ఫేషియల్ చేయుటకు స్త్రీ -1, బ్లౌజ్ మరియు శారీఫాల్స్ కుట్టుటకు టైలర్ -1, వంటమనిషి - 1, 50-50 పార్టనర్ షిప్‌పై గాని లేదా జీతంపైకాని కావలెను. ఫోన్ : 95819 83210 [V- 2095]
ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసు కుంటూ మంచిఆదాయం సంపాదించుకునే అవకాశం. 040-41892546 [G-7337]
మీ మొబైల్ ద్వారా మా కంపెనీ అడ్వర్టైజ్‌మెంట్ పంపుతూ వారం వారం అధిక ఆదాయం పొందండి. మీ అడ్రస్ వాట్సప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221515]
త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్. 3K. ఫోన్ 9848571888. [HA-529]
Wanted Female Telecallers and Male Batch incharges work at Vizag. Vip Road. Qualification any Degree. Age Limit 20 to 45 years. Contact: 9989893943 [G-4562]

www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
అద్దెకు, అమ్మకం, రియల్ ఎస్టేట్, ఫర్నీచర్స్, ఆటోమొబైల్స్, కంప్యూటర్స్, సర్వీసెస్, కావలెను
అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

క్లుప్తంగా

మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ



హైస్కూల్ ఆవరణలో మొక్కలు నాటిన హెచ్ఎం రుధిరారాణి, ఎస్‌బీఐ ఉద్యోగులు

అనకాపల్లిటౌన్: స్థానిక జీవీఎంసీ పెద్ద హైస్కూల్ ఆవరణలో అనకాపల్లి ఎస్‌బీఐ ఉద్యోగుల ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైస్కూల్ హెచ్ఎం రుధిరారాణి మాట్లాడుతూ పర్యావరణ పరిక్షణకు ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద ఖాళీ స్థలాల్లో మొక్కల్ని నాటి, వాటిని పరిరక్షించాలని కోరారు. మొక్కల ద్వారానే మనిషికి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కలు కీలకమన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ఉద్యోగులు, విశ్రాంత ఎన్‌సీసీ అధికారి ఎస్.నీలావతి, హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు లెక్కల రమణ తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా సుదర్శన హోమం



సుదర్శన హోమం నిర్వహిస్తున్న చండీ ఉపాసకులు షణ్ముఖశర్మ, పాల్గొన్న దంపతులు

అనకాపల్లిటౌన్: మండలంలోని రాజుపాలెం దరి లలితాదేవి పీఠంలో శుక్రవారం శ్రావణ మాస పూజలు నేత్రపర్వంగా జరిగాయి. వేద పండితులు, వాస్తు సిద్ధాంతి ఎం.రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో లక్ష్మీకమలం పుష్పాలతో పూజ, సుదర్శన హోమాన్ని శ్రీశైల దేవస్థానం చండీ ఉపాసకులు షణ్ముఖశర్మ నిర్వహించారు. దంపతులచే పూజా కార్యక్రమాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలివే

అనకాపల్లిటౌన్: పట్టణంలో విద్యుత్‌శాఖ డీ-1 పరిధిలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్న ఆ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఆపరేషన్) కె.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీనారాయణ నగర్, చినరాజుపేట, పిళ్లావారివీధి, పెరుగుబజారు, జంపారువీధి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఈ అసౌకర్యానికి వినియోగదారులు సహకరించి, ముందుగా పనులు ముగించుకోవాలని ఆయన తెలిపారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు శుక్రవారం 105 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
మొదటి రకం	4,100	4,430
రెండో రకం	4,080	4,080
మూడోరకం	3,900	4,070

అనకాపల్లి సినిమాలు

బేబి : రాజా
పిజ్జా : సత్యనారాయణ స్క్రీన్-1
డీడీ రిటర్న్స్ భూతాల బంగ్లా : సత్యనారాయణ స్క్రీన్-2
జైలర్ : షిర్డిసాయి
భోళాశంకర్ : పర్తిసాయి
భోళాశంకర్ : వెంకటేశ్వర
మిస్టర్ ప్రెగ్నెంట్ : శ్రీసత్య
బ్రో(మధ్యాహ్నం-సాయంత్రం ఆట)
బ్లూ బీటిల్(ఉదయం, రాత్రి ఆట) : రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లిటౌన్: జిల్లా ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 23 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-2 యూనిట్లు, బీ పాజిటివ్-8 యూనిట్లు, ఓ పాజిటివ్-13 యూనిట్లు శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు ప్రతినిధి గంగయ్య(9848418400)ను సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లిటౌన్: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా శుక్రవారం 452 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 396 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్‌గ్యాస్ ఏజెన్సీ(08924223595)ని సంప్రదించవచ్చు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

24X7 వైద్యం @ పీహెచ్‌సీ

సాయంత్రమైతే గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం గగనమే. చాలా వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రా(పీహెచ్‌సీ)లు మూతపడి, 24 గంటలూ వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నాయి. తాజాగా వైద్య ఆరోగ్యశాఖ రోజంతా వైద్య సేవలపై కీలక ఆదేశాలు జారీ చేసింది. దీంతో పీహెచ్‌సీల్లో 24X7 వైద్యం అందుబాటులోకి వచ్చింది. ప్రభుత్వ చర్యల పట్ల గ్రామీణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



తుమ్మపాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



తుమ్మపాల పీహెచ్‌సీలో ఓపీ నమోదు చేసుకుంటున్న రోగులు



తగరంపూడి పీహెచ్‌సీ

- ఇక ఏ సమయంలో వచ్చినా వైద్యం
- పీహెచ్‌సీల్లో 24 గంటల సేవలకు శ్రీకారం
- ప్రభుత్వ చర్యలపట్ల హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

అనకాపల్లి రూరల్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోంది. మారుమూల గ్రామాల ప్రజలకు సైతం మెరుగైన వైద్యం అందించేందుకు సీఎం జగన్ వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. నాడు-నేడు కార్యక్రమంతో ప్రైవేట్/కార్పొరేట్ ఆస్పత్రులకు దీటుగా పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, ప్రాంతీయ ఆస్పత్రుల్ని తీర్చిదిద్దారు. అన్ని రకాల వసతుల్ని ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రజలకు వైద్యం చేరువ చేసేందుకు ఫ్యామిలీ డాక్టర్ కార్యాక్రమాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. తాజాగా పీహెచ్‌సీల్లో 24 గంటలు వైద్య సేవలందించాలన్న ఆదేశాలతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం మరింత చేరువయింది.

పూర్తి స్థాయిలో సిబ్బంది

అనకాపల్లి మండలంలో తుమ్మపాల, తగరంపూడి పీహెచ్‌సీలు ఉన్నాయి. మరో 20 విలేజ్ హెల్త్ క్లినిక్‌ల ద్వారా కూడా మారుమూల గ్రామాలకు సైతం వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో మంచాన పడ్డ రోగులకు కూడా వారున్న చోటే వైద్యం అందుతోంది. ప్రతి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులు, ముగ్గురు స్టాఫ్ నర్సులు, ఫార్మాసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, ఎంఎన్‌వో, ఎఫ్ఎన్‌వో, ఎంపీహెచ్‌ఈవో.. ఇలా కనీసం 14 మంది ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రస్తుతం అంతకంటే ఎక్కువే ఉన్నారు. వీరిని త్వరలోనే రేషనలైజేషన్ చేయనున్నారు.

మూడు షిఫ్టుల్లో విధులు

ఫ్యామిలీ డాక్టర్ అమలుతో ప్రభుత్వం ప్రతి పీహెచ్‌సీని 24 గంటల ఆస్పత్రిగా మార్చింది. పీహెచ్‌సీల్లో స్టాఫ్ నర్సులు మూడు షిఫ్టుల్లో పనిచేయాలి. అత్యవసర కేసులు వస్తే కాల్ డ్యూటీ మీద వైద్యుడు కూడా హాజరుకావాలి. నెలలు గడుస్తున్నా 24 గంటలు సేవలు మాత్రం సక్రమంగా అందడం లేదు. సాయంత్రం 4 గంటలు అయితే దాదాపు అన్ని ఆస్పత్రులు మూత పడుతున్నాయి. దీంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పీహెచ్‌సీలన్నీ 24 గంటలు పని చేయాల్సిందేనని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ గత బుధవారం ఆదేశాలు జారీ చేశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏ సమయంలో ఆస్పత్రికి వచ్చినా వైద్య సేవలు అందేలా సిబ్బంది షిఫ్ట్‌లను నిర్ణయించారు. ఎక్కడైనా అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

రెండు పీహెచ్‌సీల పరిధిలో..

పీహెచ్‌సీ	గ్రామాలు	జనాభా	సిబ్బంది	ఓపీలు(రోజుకు)
తుమ్మపాల	46	42,877	24	100-120
తగరంపూడి	21	27,861	21	80-100

ఉత్తర్వులు వచ్చాయి



అన్ని పీహెచ్‌సీలు 24 గంటలూ పని చేయాలని ఉత్తర్వులు వచ్చాయి. రాత్రి వేళల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చూస్తున్నాం. కాన్పులు తదితర శస్త్ర చికిత్సలు కూడా చేస్తున్నాం. ఈ ఉత్తర్వులతో అన్ని రకాల వైద్య సేవలు ఏ సమయంలో వచ్చినా రోగులకు అందుబాటులో ఉండనున్నాయి. ఇది మంచి పరిణామం. సిబ్బంది అంతా ఈ ఉత్తర్వులు మేరకు పని చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలి.

– డాక్టర్ ఎస్ నస్రత్ షమీమ్, వైద్యాధికారి, తుమ్మపాల పీహెచ్‌సీ

ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం



పీహెచ్‌సీల్లో 24 గంటలూ వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ నిర్ణయం హర్షణీయం. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వాస్పత్రులు నిర్వీర్యమయ్యాయి. సీఎం జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మెరుగైన వైద్య సేవలందుతున్నాయి. ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఆదర్శం. 24 గంటలూ వైద్య సేవలందితే గ్రామీణ ప్రజలు అత్యవసర వైద్యానికి పట్టణానికి వెళ్లనక్కర్లేదు. ఆస్పత్రికి ఎప్పుడు వెళ్లినా వైద్యం అందుతుందన్న భరోసా ఉంటుంది.

– బొద్దపు సాయి దుర్గా ప్రసాద్, కొత్తూరు

శ్రావణ లక్ష్మీ నమోస్తుతే

ఘనంగా శ్రావణమాస తొలి శుక్రవారం పూజలు



నూకాంబిక అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు చేస్తున్న అర్చకులు



నూకాంబిక అమ్మవారి ఆలయంలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



శాకంబరీదేవిగా గౌరీపరమేశ్వరి



గవరపాలెం సంతోషి మాతకు నక్షత్ర హారతి

అనకాపల్లిటౌన్: పట్టణ, మండల పరిధిలోని పలు దేవాలయాల్లో శ్రావణమాస పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గవరపాలెం నూకాంబిక అమ్మవారి ఆలయంలో మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయ మండపంలో విశేష కుంకుమార్చన, పూజా కార్యక్రమాల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈవో బండారు ప్రసాద్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

- గౌరీ పంచాయతన దేవస్థానంలో గౌరీపరమేశ్వరుల అమ్మవారు భక్తులకు శాకంబరీదేవిగా దర్శనమిచ్చారు. దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణశర్మ, పొందూరు సూర్యనారాయణశాస్త్రి, శేషు, సాయిలు ఆధ్వర్యంలో గౌరీపరమేశ్వరుల 183వ ఊంజల్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని బృంద సభ్యులు కోలాటాలు, అన్నమయ్య కీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షుడు బొడ్డేడ సన్యాసినాయుడు, కార్యదర్శి బుద్ధ రమణాజీ, కోశాధికారి కర్రి శివసూర్యనారాయణ, భక్తులు పాల్గొన్నారు.
- గవరపాలెం సంతోషిమాత అమ్మవారికి అర్చకులు నక్షత్రహారతి ఇచ్చారు. మండలంలో జాతీయ రహదారి కొప్పాక బ్రిడ్జి వద్ద గల పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు అధికసంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

కశింకోట: కశింకోటలోని పలు ఆలయాల్లో శుక్రవారం శ్రావణ మాసం పూజలు నిర్వహించారు.



ప్రత్యేక అలంకరణలో పైడితల్లి అమ్మవారు



కనకదుర్గమ్మకు పూలు, ఆభరణాలతో అలంకరణ

తొలి శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని స్థానిక గవరపేటలోని కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అర్చకుడు వి.కృష్ణ అమ్మవారిని అలంకరించి సహస్ర నామాలు, అష్టోత్తర శత నామాలతో కుంకుమార్చనలు జరిపారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

- స్థానిక కనకదుర్గ ఆలయానికి భక్తులు బారులు తీరారు. కుంకుమార్చనలు జరిపారు. చీరలు, రవికెలు, అరటి పండ్లు సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం దిగువన ఉన్న లక్ష్మీదేవికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు నడిగట్ల ప్రసాద్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.
- స్థానిక శివాలయంలో సర్వమంగళాంబను అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వి.శంకరం, వి.చిదంబరం ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.
- ధ్యాన వేంకటేశ్వర స్వామి, గవరపేటలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో కూడా శ్రావణ మాసం పూజలు నిర్వహించారు.



గౌరీపరమేశ్వరుల ఊంజల్ సేవలో పాల్గొన్న అర్చకులు, భక్తులు



కశింకోట కనకదుర్గమ్మ సన్నిధిలో భక్తులు

కృత్రిమ మేధతో అద్భుతాల ఆవిష్కరణ



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న వెంకట విజయ్

అనకాపల్లిటౌన్: మనిషి మేధస్సు చేయగలిగే పనులను కృత్రిమ మేధ(ఏఐ) కలిగిన యంత్రాలతో కూడా చేయవచ్చని కృత్రిమ మేధ నిపుణుడు ఎల్.వెంకట విజయ్ తెలిపారు. స్థానిక దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాల ఆవరణలో కృత్రిమ మేధపై శుక్రవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐ సాంకేతికతో పనిచేసే రోబోలు, కంప్యూటర్లతో ఊహించని అద్భుతాలు జరిగే రోజులు త్వరలో అందుబాటులోకి రాబోతున్నాయన్నారు. మనిషిలా ఆలోచిస్తూ, మనిషి మెదడు పనితీరును అధ్యయం చేసి, పనిచేసేలా సాఫ్ట్‌వేర్‌ను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు కంప్యూటర్ సైన్స్, మనో వైజ్ఞానిక, బయాలజీ, గణితం, సామాజిక, తత్వశాస్త్రాల పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్ మాట్లాడుతూ ఏఐ కంప్యూటర్లు అనేక భాషలను అర్థం చేసుకుని స్వతహాగా సంభాషించే సాంకేతికతను కలిగి ఉంటున్నాయని తెలిపారు. వైద్యరంగంలో ప్రస్తుత సాంకేతికత పరిజ్ఞానంతో గుర్తించలేని పలు వ్యాధులను ఏఐ ద్వారా సులభంగా గుర్తిస్తున్నట్లు పేర్కొన్నారు. రోగ నిర్ధారణకు ఆటోమేటెడ్ ఇమేజ్ డయాగ్నసిస్, క్యాన్సర్ కణితులను గుర్తించేందుకు, వాతావరణ విషయాలు తెలుసుకునేందుకు, శస్త్ర చికిత్సలు చేయడానికి ఈ పరిజ్ఞానం ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.దయా మాధురి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సుజల స్రవంతిపై సదస్సు నేడు



సదస్సు వివరాలు వెల్లడిస్తున్న సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

అనకాపల్లి రూరల్: ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పనుల జాప్యంపై ప్రజా సంఘాలు, రాజకీయవేత్తలతో శనివారం సదస్సు నిర్వహించనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ తెలిపారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని రోటరీ కల్యాణమండపంలో నిర్వహించనున్న ఈ సదస్సుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి, ముప్పాల నాగేశ్వరరావు సహా పలువురు నేతలు హాజరు కానున్నట్లు తెలిపారు. దేశాన్ని రక్షించండి అనే నినాదంతో సీపీఐ చేపడుతున్న రాష్ట్ర వ్యాప్త యాత్రలో భాగంగా శనివారం నేతలు అనకాపల్లి పట్టణానికి రానున్నారని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి కావడానికి సదస్సులో సమగ్ర చర్చ జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, కార్యవర్గ సభ్యుడు కె.సన్యాసిరావు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతో దోమల నియంత్రణ



ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జెడ్‌సీ చక్రవర్తి

అనకాపల్లిటౌన్: వర్షాలు పడుతున్న సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్‌చార్జి జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి తెలిపారు. స్థానిక గవరపాలెం సతకంపట్టు గౌరీపరమేశ్వరుల ఆలయ సమీపంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా తదితర వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో టైర్లు, కాలువలు, పాత్రల్లో నిల్వ నీరు లేకుండా చూడాలన్నారు. ఇలాంటి నీటిలోనే దోమలు వృద్ధి చెందుతాయన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రజిని, మలేరియా ఇన్‌స్పెక్టర్ సీహెచ్ గణేష్, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో ఖాళీలు భర్తీ చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శివాజీ

అనకాపల్లి రూరల్: జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల్లో వివిధ కేటగిరీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ శివాజీ, ఉపాధ్యక్షుడు అల్లు రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని కార్మిక, కర్షక నిలయం(దొడ్డి రామునాయుడు భవనం)లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 2020లో సచివాలయాల్లో ఉద్యోగ నోటిఫికేషన్ ద్వారా పోస్టులను భర్తీ చేసిన తర్వాత ఇప్పటివరకూ పోస్టులను భర్తీ చేయలేదన్నారు. జిల్లాలో ఉన్న 522 సచివాలయాల్లో వివిధ కేటగిరీలో సుమారు 800 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తు దృష్ట్యా తక్షణమే ఈ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వీటితోపాటు ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల నియామకానికి కూడా షెడ్యూల్ విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో డీవైఎఫ్ఐ జిల్లా నేత పి చలపతి పాల్గొన్నారు.

యోగా పోటీలో దైవజ్ఞ ప్రతిభ



తృతీయ స్థానం పొందిన దైవజ్ఞకు అభినందన

కశింకోట: జాతీయ స్థాయి యోగా పోటీలో స్థానిక సెయింట్ జాన్స్ స్కూల్‌కి చెందిన విద్యార్థి ఎం.దైవజ్ఞ ప్రతిభ కనబరిచి తృతీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ రూపానంది శుక్రవారం తెలిపారు. ఇటీవల బెంగళూరులోని శివజ్యోతి యోగా కేంద్రం ఆధ్వర్యంలో బీకేఎస్ అయ్యంగార్ మెమోరియల్ నేషనల్ ఓపెన్ యోగా ఆన్‌లైన్ చాంపియన్‌షిప్-2023 పోటీలు జరిగాయి. ఈ పోటీలో తమ స్కూల్‌కు చెందిన 2వ తరగతి విద్యార్థి దైవజ్ఞ 8 ఏళ్ల లోపు విభాగంలో మూడో స్థానంలో నిలిచి జ్ఞాపిక, సర్టిఫికెట్ పొందినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు విజేతను స్కూల్ అకడమిక్ ఇన్‌చార్జి చంద్రమౌళి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

టీచర్ల సర్దుబాటు సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న ఫ్యాప్టో చైర్మన్ గొంది చిన్నబ్బాయ్

అనకాపల్లి రూరల్: బదిలీలు జరిగి మూడు నెలలు కాకుండానే మళ్లీ ఉపాధ్యాయుల సర్దుబాటు సరికాదని ఫ్యాప్టో జిల్లా చైర్మన్ గొంది చిన్నబ్బాయ్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం రాత్రి స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. బదిలీలు జరిగిన ఉపాధ్యాయులకు ఇప్పటికీ పూర్తి స్థాయిలో జీతాలు అందడం లేదన్నారు. జీవో 117తో ప్రతిసారీ ఉపాధ్యాయుల సర్దుబాటు వల్ల ఎన్నో ఇబ్బందులు వస్తున్నాయన్నారు. సమావేశంలో ఫ్యాప్టో ప్రతినిధులు వై.సుధాకరరావు, కె.సాయిప్రసాద్, ఎస్. సన్యాసినాయుడు, సీహెచ్ నాగేశ్వరరావు, ఆచంట రవి పాల్గొన్నారు.

వార్డు సభ్యుడి ఎన్నికకు నేడు పోలింగ్

పరవాడ: మండలంలోని కన్నూరు గ్రామ పంచాయతీలో 7వ వార్డు సభ్యుడి ఎన్నికకు శనివారం పోలింగ్ నిర్వహించనున్న ఎంపీడీవో వి.హేమసుందరరావు తెలిపారు. పోలింగ్ 7 నుంచి మధ్యాహ్నం 1 గంట జరుగుతుందని చెప్పారు. పోటీలో మడక అప్పారావు, శీరంశెట్టి సత్తిబాబు ఉన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఎం.రాధికను నియమించారు. సహాయకులుగా ఇద్దరు పంచాయతీ కార్యదర్శులను నియమించడం జరిగిందన్నారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో హేమసుందరరావు తెలిపారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి



విద్యార్థుల పుస్తకాలను పరిశీలిస్తున్న ఎంఈవో-2 శివలింగనాయుడు

మునగపాక: విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని ఎంఈవో-2 బి.ఎస్.శివలింగనాయుడు తెలిపారు.మండలంలోని పల్లపు ఆనందపురం,కుమారపురం పాఠశాలలను ఆయన శుక్రవారం సందర్శించారు. విద్యార్థుల పుస్తకాలు పరిశీలించడంతో పాటు పాఠశాలల్లో అమలవుతున్న జగనన్న గోరుముద్ద పథకం వంటకాలను రుచి చూశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు.ఉపాధ్యాయులు కృపారాణి,క్లస్టర్ రిజర్వుడ్ టీచర్ కర్రి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

డ్రమ్ సీడర్ సాయంతో వరినాట్లు మేలు



రైతులకు డ్రమ్ సీడర్ సహాయంతో వరినారు నాటే విధానం వివరిస్తున్న వ్యవసాయాధికారి

యలమంచిలి : డ్రమ్ సీడర్ సాయంతో వరినాట్లు వేయడం వల్ల మేలు జరుగుతుందని వ్యవసాయ విస్తరణాధికారులు తెలిపారు. మండలంలోని రామారాయుడుపాలెం గ్రామంలో రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధారణ పద్ధతి కంటే ఈ విధానం వల్ల దిగుబడి పెరుగుతుందని చెప్పారు. డ్రమ్ సీడర్ యంత్రం ద్వారా వరి సాగు చేసేందుకు ఆసక్తి ఉన్న వారు వ్యవసాయశాఖ సిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రవిప్రకాష్, వ్యవసాయ శాఖ ఇబ్బంది, రైతులు చిరంజీవి, మంగమ్మ, అంకంరెడ్డి నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI Bank of India
అనకాపల్లి బ్రాంచ్, పాత ఎంఆర్‌ఓ ఆఫీసు ఎదురుగా, అనకాపల్లి. ఫోన్: 08924-222460

బంగారు నగల వేలం ప్రకటన

[illegible]

ఖాతా సంఖ్య	రుణగ్రహీత పేరు	వస్తువుల బరువు	తేది 31.07.2023 నాటికి బకాయి (రూ.లలో)	NPA తేది
861277610011809	[illegible]	11.90 గ్రా.	47720.38 + వడ్డీ, ఖర్చులు	08-05-2023
861277610013928	[illegible]	20.70 గ్రా.	59899.28 + వడ్డీ, ఖర్చులు	08-05-2023

తేది. 19-08-2023, ప్రదేశం:అనకాపల్లి — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, సంతాపం, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలచిన వారు సంప్రదించండి.
అనకాపల్లి : 9010973030, 9010546644
Office mail : sakshiadvtvsp@gmail.com